పెరిగిన సుడా పరిధి

- జిల్లా మొత్తానికి విస్తరిస్తూ సర్కారు ఉత్తర్వులు
- పన్నుల భారం పెరుగుతుందేమోనని ఆందోళనలో ప్రజలు
- ఆదాయం కోల్పోనున్న పంచాయతీలు?

కార్పొరేషన్, అక్టోబర్ 26: కరీంనగర్ లోని శాతవాహన డెవలప్‌మెంట్ అర్బన్ అథారిటీ (సుడా) పరిధిని 147 గ్రామాలకు, మరో మూడు మున్సిపాలిటీలకు విస్తరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడంతో గ్రామ పంచాయతీల్లోని ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. గ్రామాల్లో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అయితే అర్బన్ అథారిటీ పరిధిలోకి జిల్లాలోని అన్ని గ్రామాలను తీసుకురావడంతో రానున్న రోజుల్లో ఎలాంటి ఫీజుల భారం పడుతుందోనన్న భయాలు మొదలయ్యాయి. 2017 అక్టోబర్ 24న సుడాను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం దాని పరిధి 2128 చదరపు కిలోమీటర్ల మేరకు విస్తరించింది. జిల్లాలోని కరీంనగర్ నగరపాలక సంస్థ, కొత్తపల్లి మున్సిపాలిటీలు ఇప్పటికే సుడా పరిధిలో ఉండగా, ఇప్పుడు నూతనంగా హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీలు కూడా సుడా పరిధిలోకి వచ్చాయి. కాగా, సుడా పరిధి విస్తరణతో పంచాయతీలకు ఆదాయం తగ్గే అవకాశం ఉందన్న వాదనలు వస్తున్నాయి.

ప్రజల్లో ఆందోళన

సుడా పరిధిని జిల్లా వ్యాప్తంగా విస్తరించడంతో గ్రామ పంచాయతీల్లోని ప్రజల్లో సరికొత్త ఆందోళన వ్యక్తమవుతున్నది. అర్బన్ అథారిటీ పరిధిలోకి తీసుకురావడంతో పన్నుల భారం పెరుగుతుందోనన్న భయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా 300 చదరపు మీటర్లు దాటి చేపట్టే నిర్మాణాలకు సుడా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే, పంచాయతీల్లో ఎలాంటి వాణిజ్య నిర్మాణాలు చేపట్టాలన్నా సుడా అనుమతులు తప్పనిసరి. కాగా, మరోవైపు భవన నిర్మాణాల అనుమతుల ద్వారా పంచాయతీలకు వచ్చే ఆదాయంలో ఇప్పుడు డెవలప్‌మెంట్ చార్జీలు అన్ని కూడా సుడాకు వెళ్లడం వల్ల జీపీలు ఆమేరకు ఆదాయం కోల్పోయే అవకాశాలు ఉన్నాయి. దీని వల్ల పంచాయతీల్లో అభివృద్ధికి ఇబ్బందులు వచ్చే అవకాశాలు ఉంటాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, అక్టోబర్ 26: విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మండలంలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో 1098 మంది విద్యార్థులకు సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా షూస్, సాక్స్ కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కింద అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు. విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని, ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిషుకు గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను మాట్లాడాలని మంత్రి సూచించగా, గ్రామానికి చెందిన విద్యార్థి తండ్రి బరిగెల సదానందం మాట్లాడుతూ, పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, వర్షాకాలంలో వర్షానికి కిటికీలు తీయలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. మధ్యాహ్నం భోజనంలో

చిన్న ముల్కనూర్‌లో విద్యార్థినికి షూ, సాక్స్ పంపిణీ చేస్తున్న మంత్రి, కలెక్టర్

నాణ్యత లోపించిందని, మూత్రశాలలు బాగోలేవని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై వెంటనే మంత్రి స్పందించి, సత్వరమే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్ కుమార్, డీఈవో జనార్దన్ రావు, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో ఖాజా మొహినొద్దీన్, ఎంఈవో పావని, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న, గ్రామాధ్యక్షులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మోడల్ స్కూల్ ఆవరణలో మంత్రి, కలెక్టర్ మొక్కలు నాటారు.

క్రీడల ముగింపునకు మంత్రికి ఆహ్వానం

తిమ్మాపూర్, అక్టోబర్ 26: చిగురుమామిడిలో కార్యక్రమానికి వెళ్తూ తిమ్మాపూర్ తహసీల్దార్ కార్యాలయం వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం ఉదయం కొద్దిసేపు ఆగారు. రోడ్డుపై కారులోనే టిఫిన్ చేశారు. మంత్రి ఆగిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి.. అక్కడకు వచ్చి మంత్రి పొన్నంను 'అన్నా.. రండి' అంటూ తహసీల్దార్ కార్యాలయంలోనికి తీసుకెళ్లారు. అదే సమయంలో తిమ్మాపూర్ మహాత్మాజ్యోతిబా పూలే పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, సిబ్బంది వచ్చి ఈ నెల 29న జరుగనున్న ఉమ్మడి జిల్లా స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి రావాలని మంత్రిని ఆహ్వానించారు.

గంగులకు పరామర్శ



గంగుల మాతృమూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కార్పొరేషన్, అక్టోబర్ 26: కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ కుటుంబాన్ని శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ పరామర్శించారు. ముందుగా గంగుల మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను కలిసి తమ సంతాపాన్ని తెలిపారు.

మాజీ మంత్రిని పరామర్శించిన కొత్తపల్లి మున్సిపల్ పాలకవర్గం

కొత్తపల్లి, అక్టోబర్ 26 : మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యుడు గంగుల కమలాకర్‌ను శనివారం కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, పాలకవర్గ సభ్యులు పరామర్శించారు. నగరంలో ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆయన మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. అలాగే, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలతామహేశ్ ఎమ్మెల్యేను పరామర్శించారు.

టీబీ వ్యాధిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

మానకొండూర్, అక్టోబర్ 26: టీబీ వ్యాధిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చికిత్స ద్వారా వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి సూచించారు. జిల్లా క్షయ నివారణ సంస్థ, టీబీ అలర్ట్ ఇండియా సంయుక్తంగా టీబీ నివారణకు అమలు చేస్తున్న ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్‌లో భాగంగా శనివారం మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయంలో టీబీ చాంపియన్‌లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై, మానకొండూర్, వెల్ది పీహెచ్‌సీల పరిధిలో టీబీని జయించిన 30 మంది చాంపియన్‌లకు అవగాహన కల్పించారు. టీబీ అంటే భయపడే వారికి ధైర్యం చెప్పాలని వారికి సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సౌమ్య, సీహెచ్‌వో రాజునాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి

విద్యానగర్, అక్టోబర్ 26: మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత అన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోలో భాగంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధి, గ్రామాలు, స్కూల్స్, కాలేజీలు, యూనివర్సిటీలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి యువతను చైతన్యం చేసి, డ్రగ్స్ బారిన పడకుండా చూడాలని కోరారు. డ్రగ్స్, కల్తీ కల్లు, అల్పాజోలమ్, డైజోపార్మ్ గురించి సమాచారం ఇవ్వాలనుకుంటే టోల్ ఫ్రీ నంబర్ 1908కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో పీవోడీటీ డాక్టర్ ఉమాశ్రీ, పీవోఎంసీహెచ్ డాక్టర్ సనా జవేరియా, డాక్టర్లు శైలేందర్, ఖాదర్, స్వామి, కైక, శ్రీనివాస్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఎంఐఎం గ్రీన్‌సిగ్నల్

కలెక్టరేట్, అక్టోబర్ 26 : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎంఐఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ తెలిపారు. పార్టీ అధినేత, పార్లమెంటు సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీని శనివారం హైదరాబాద్‌లోని దారుసలాంలో మర్యాదపూర్వకంగా కలిసి, స్థానిక రాజకీయాలపై చర్చించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కేడర్‌ను సిద్ధం చేయాలని అధినేత సూచించినట్లు పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను కలుపుకొని పోటీ చేసేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపినట్లు చెప్పారు. అలాగే, హైదరాబాద్ తరహాలో కరీంనగర్‌లో కూడా రాత్రి 12 గంటల వరకు వ్యాపార, వాణిజ్య సముదాయాలు తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలని, సీఎంకు వినతిపత్రం అందజేయాలని కోరినట్లు తెలిపారు.

యూజీసీ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్‌కు ఎంపిక

కార్పొరేషన్, అక్టోబర్ 26: నగరంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల పూర్వవిద్యార్థిని ఎండీ కరీమా తెలుగులో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు ఎంపికయింది. 2019-22లో కళాశాలలో బీఎస్సీ పూర్తి చేసిన ఆమె మాతృ భాష ఉర్దూ అయినప్పటికీ తెలుగులో జీఆర్ఎఫ్ సాధించి ఎందరికో స్ఫూర్తినిచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ప్రిన్సిపాల్‌తో పాటు తెలుగు విభాగం అధ్యక్షులు డా.బి. చంద్రశేఖర్, అధ్యాపకులు అభినందించారు.

మున్సిపల్ ఉద్యోగుల నిరసన

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 26: వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ భర్త పొగాకు విశ్వేశ్వర్ వార్డు ఆఫీసర్‌పై దాడి చేయడాన్ని నిరసిస్తూ శనివారం హుజూరాబాద్ మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. డ్యూటీలో ఉన్న ఉద్యోగిపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు ప్రసాద్, నరేశ్, సాయి, కిశోర్, కొమురయ్య, రమేశ్, బాలాజీ, మధు, శరత్ కుమార్, శంకరయ్య, వెంకటరమణ, రాజు, మమత, చందన, రాజేశ్వరి, లీలా, సమత, స్వాతి, రమా, రజిత తదితరులు పాల్గొన్నారు.

బ్లూ కోల్ట్స్ సిబ్బంది విధులకు ఆటంకం: ఇద్దరి రిమాండ్

శంకరపట్నం,అక్టోబర్26: ఇంటి వద్ద గొడవ జరుగుతున్నదని డయల్ 100కు ఫోన్ చేసి.. విచారణకు వెళ్లిన బ్లూకోల్ట్స్ పోలీస్ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు కేశవపట్నం ఎస్ఐ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కేశవపట్నం గ్రామానికి చెందిన గొల్లెన శ్రీనివాస్ ఈ నెల 24న రాత్రి తన ఇంటి వద్దగొడవ జరుగుతున్నదని డయల్100కు కాల్ చేయగా, డ్యూటీలో ఉన్న బ్లూకోల్ట్స్ సిబ్బంది అక్కడికి వెళ్లి విచారణ చేస్తూ వీడియో చిత్రీకరణ చేపట్టారు. ఈ క్రమంలో ఫిర్యాదు చేసిన శ్రీనివాస్‌తో పాటు అతడి అల్లుడు మెరుగు పవన్ ఇద్దరూ కలిసి బ్లూకోల్ట్స్ సిబ్బందిని దుర్భాషలాడారు. ఘటనపై విచారించిన ఎస్ఐ.. పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన శ్రీనివాస్, పవన్‌ను కోర్టులో హాజరు పరుచగా, కోర్టు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 26: నగునూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రతిమ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో శనివారం అక్టోబర్ రొమ్ము క్యాన్సర్ అవగాహన నెలను పురస్కరించుకొని బ్రెస్ట్ స్క్రీనింగ్‌పై అవగాహన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రతిమ మెడికల్ కళాశాల జనరల్ సర్జరీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గీతా రెడ్డి హాజరై, కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులకు రొమ్ము క్యాన్సర్ గురించి అవగాహన కల్పించారు. మహిళలు పాటించాల్సిన ఆహార నియమాలు, రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించే విధానం, నివారణ గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. మాలతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సమత, కళాశాల వైద్యాధికారి డాక్టర్ చైతన్య, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి కె. గీతారాణి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ చైతన్య

మిత్రుల ఔదార్యం

వీణవంక, అక్టోబర్ 26: మల్లారెడ్డిపల్లి బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామాధ్యక్షుడు కర్రె దేవరాజ్ ఇటీవల మృతిచెందగా, అతడి కుటుంబానికి తోటి మిత్రులు రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా కల్పించారు. ఇక్కడ దేవరాజ్ మిత్రులు గాలేటి సురేందర్‌రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, రాయణవేణి తిరుపతి, అర్సం శ్రీనివాస్, కర్రె నాని, దూలం నరేశ్, పూదరి రమేశ్, రాయణవేణి సమ్మయ్య, కొలిపాక రామస్వామి, పోలు రాజు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 26: మానకొండూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన మయోజుల శివ కుమార్ (29) కరీంనగర్‌లో టూ వీలర్ రాపిడ్ ఆన్‌లైన్ సర్వీసెస్‌లో పనిచేస్తున్నాడు. శనివారం పని ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై తిరుగు పయణమయ్యాడు. మానకొండూర్ పోలీస్ స్టేషన్ సమీపంలోకి రాగానే గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో శివ కుమార్ తలకు తీవ్ర గాయాలై, అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి మృత దేహాన్ని పోస్టు మార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి

తెలంగాణచౌక్, అక్టోబర్ 26: జిల్లాలోని నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం మొండయ్య పేర్కొన్నారు. నగరంలోని సంఘ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 22న జరిగిన ఎన్నికల్లో మరోసారి తనను జిల్లా అధ్యక్షుడిగా గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ సహకారంతో తీగలగుట్టపల్లిలో చేపట్టిన కల్యాణ మండపాన్ని పూర్తి చేసి అందుబాటులో తీసుకొస్తామన్నారు. అలాగే నాయీబ్రాహ్మణ వృత్తిదారులందరికీ గత ప్రభుత్వం తరహాలోనే రూ.లక్ష అందించి చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ పాలక వర్గానికి ఎన్నికల నిర్వహించి, ఫెడరేషన్‌కు రూ.500 కోట్లు కేటాయించాలని కోరారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మురుగం తేజ W/o. ముద్దమల్ల చైతన్య R/o. ఆశోక్‌నగర్, కరీంనగర్ గారు కరీంనగర్‌లోని హుస్సేనిపురలో ఇల్లునెం. 6-2-836కు చెందిన విస్తీర్ణం:158.75 చ.గ.లలో గృహ నిర్మాణం చేయుటకు లోను నిమిత్తం ICICI HOME FINANCE COMPANY LTD వరంగల్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ మురుగం తేజగారు ఇట్టి ప్రాపర్టీని తిగుట్ల అంజని@మురుగం అంజని W/o. మురుగం ఉమాపతి R/o. ఆశోక్‌నగర్ కరీంనగర్ గారి నుండి రిజిష్టర్డ్ గిఫ్ట్ సెటిల్‌మెంట్ దస్తావేజు నెం. 7026/2020 ద్వారా పొందినారు. ఇట్టి డాక్యుమెంటుకు సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్ జాయింట్ రైట్స్ రిలీజ్ డీడ్ నెం. 8704/2015 గలది పోయినదని మురుగం తేజగారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజు పై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ICICI HOME FINANCE COMPANY LTD వరంగల్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

Sd/-**సాన చంద్రమోహన్,** అడ్వకేట్
(TS/138/1995)
ప్లాట్ నెం.303 శ్రీసాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్ సెల్: 9666077777/9141499999

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED PLOTS

★**Plots Required:** WANTED PLOTS & ACRE'S OF LANDS: SHAMEERPET, VIDHARBA ALIYABAD, INDUS PARK, CELEBRITY HOMES MY SPACE, GAYATRI LAYOUT THUMKUNTA, ORIJITHA LAYOUT, SILENT WORLD, S.N.R. LAYOUT, THIMMAIAPALLY, BOLLARAM AND NEAR BY CONTACT: 9949922669
NTK-335008

WANTED

jobs Apply Now!

★**Supervisors, Sales Exicutives,** Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

WANTED

★**హైదరాబాద్ & తెలంగాణ** జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 8008289703.
KNR-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ప్రైవేటు టీచర్లకు కనీస వేతనం అందేలా కృషి

పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అల్ఫోర్స్ చైర్మన్ డా. వీ నరేందర్‌రెడ్డి

జమ్మికుంట(హుజూరాబాద్ టౌన్), అక్టోబర్ 26: ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కనీస వేతనం అందేలా కృషి చేస్తానని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు. శనివారం జమ్మికుంట పట్టణంలోని పట్టభద్రుల ఓటరు నమోదు అవగాహన కార్యక్రమంలో నరేందర్ రెడ్డి పాల్గొని, ప్రచారం నిర్వహించారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అర్జున్, చిరంజీవి, రత్నాకర్, సుమంత్, తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణపై అభ్యంతరాలు ఉంటే తెలుపాలి

చిగురుమామిడి, అక్టోబర్ 26: గౌరవెల్లి ప్రాజెక్టు కెనాల్‌లో భూసేకరణ నోటిఫికేషన్‌పై భూములు కోల్పోతున్న రైతులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ సూచించారు. మండల కేంద్రంలో గౌరవెల్లి ప్రాజెక్టు భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులతో శనివారం రైతు వేదికలో గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ముందుకు వెళ్తామని, ఏమైనా అభ్యంతరాలు ఉంటే పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. గ్రామ సభలో పలువురు రైతులు తమ భూములపై అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ గ్రామ సభలో తహసీల్దార్ రమేశ్, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, అధికారులు తదితరులున్నారు.

భార్య మృతికి కారణమైన భర్త అరెస్ట్

వీణవంక, అక్టోబర్ 26: భార్య మృతికి కారణమైన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బేతిగల్ గ్రామానికి చెందిన ఆకుల తిరుప(35) భర్త వేధింపులు తాళలేక ఈ నెల 10వ తేదీన పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నది. కాగా, తన కూతురు తిరుప మృతికి అల్లుడు ఆకుల రాములే కారణమని మృతురాలి తల్లి తిరుమల వెంకటలక్ష్మి ఫిర్యాదు చేయగా, దర్యాప్తు చేసి, శనివారం నిందితుడిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

గునుకులకొండాపూర్‌లో ముదిరాజ్‌ల ఆందోళన

గన్నేరువరం, అక్టోబర్26: మండలంలోని చీమలకుంటపల్లి ముదిరాజ్ సంఘం సభ్యులపై చర్యలు తీసుకోవాలని గునుకుల కొండాపూర్ ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామంలోని మల్లికార్జునకుంట వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 15న సుమారు రూ.50 వేల విలువైన చేప పిల్లలను మల్లికార్జున కుంటలో వదులుకున్నా వదిలినట్టు చీమలకుంటపల్లి ముదిరాజ్ సంఘ సభ్యులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు గూడెల్లి మల్లేశం, చొక్కాల కొండయ్య, చొక్కాల బుచ్చయ్య, చొక్కాల నర్సయ్య, బల్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బల్దియా ఆర్వో బదిలీ

కార్పొరేషన్, అక్టోబర్ 26: కరీంనగర్ నగరపాలక సంస్థ రెవెన్యూ ఆఫీసర్ గణేశ్ తూప్రాన్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఈమేరకు రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మూడు నెలల కిత్రమే సిద్దిపేట నుంచి కరీంనగర్ మున్సిపల్ ఆర్ఓగా బదిలీపై వచ్చిన గణేశ్ మళ్లీ బదిలీపై వెళ్లడం చర్చనీయాశంగా మారింది. కాగా, ఈ పోస్టులో ఎవరినీ కేటాయించలేదు.

సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

తిమ్మాపూర్, అక్టోబర్ 26: ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు తుమ్మన పల్లి శ్రీనివాస్‌రావు, రమేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 26: రైతుల కోసం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్ సూచించారు. మండలంలో శనివారం మానకొండూర్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జగ్గయ్యపల్లి, ఈదుల గట్టెపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, డైరెక్టర్లు, నాయకులు, స